## సీఎం అస్యూరెన్స్ నిధులు వచ్చేనా?

- నేటి బల్దియా సమావేశంలో చర్చించే అవకాశం

కార్పొరేషన్, డిసెంబర్ 20: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఏడాది క్రితం సీఎం అస్యూరెన్స్ నిధులతో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదు. ఏడాది క్రితం టెండర్లు పిలిచి పనులను ప్రారంభించారు. అయితే ప్రభుత్వం సంబంధిత బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులను మధ్యలోనే నిలిపివేశాడు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ఈ పనులను పూర్తి చేయించాలని పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రభుత్వానికి విన్నవించినా స్పందన కరువైంది. కాగా, శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో ఈ నిధుల విషయంపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉన్నది.

## దేశసేవలో రాణించాలి

తిమ్మాపూర్, డిసెంబర్ 20: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీకి చెందిన 18మంది విద్యార్థులు పారా మిలటరీలో పలు విభాగాల్లో ఎంపిక కాగా.. వారిని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, తిమ్మాపూర్ సీఐ స్వామి శుక్రవారం అభినందించారు. దేశ సేవలో రాణించాలని సూచించారు. చిన్న వయసులో ఉద్యోగాలు సాధించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో డీన్ జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి బయటపెట్టినందుకే అక్రమ కేసులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

- కేటీఆర్, కేసీఆర్ జపంమాని హామీలు అమలు చేయాలి
- బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కార్పొరేషన్, డిసెంబర్ 20: కేవలం కక్షసాధింపు చర్యలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేసిందని నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచాలని ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహిస్తే.. అందులో అక్రమాలు జరిగాయనడం కాంగ్రెస్ అవివేకానికి నిదర్శనమన్నారు. శుక్రవారం స్థానిక 37వ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరిశంకర్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కుంభకోణాలు, అవినీతి బయటపెట్టినందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌పై ఏదోవిధంగా ఆరోపణలు చేస్తూనే ఉన్నారని.. కానీ ఏ ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఏడాది కాలంగా కేసీఆర్, కేటీఆర్ జపం చేస్తున్నదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కక్షసాధింపు ధోరణి మానుకొని హామీలు అమలు చేయాలన్నారు. ఈ-కార్ రేస్‌కు సంబంధించి మూడేళ్లు అగ్రిమెంట్ ఉందని, దీనికి సంబంధించి 2024లో హెచ్ఎండీఏ నుంచి ఆయా సంస్థలకు చెక్కుల ద్వారా పేమెంట్లు చేశారని, ఇందులో ఏం అవినీతి ఉందని ప్రశ్నించారు. ఈ-కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన చర్చపై కేవలం తమ మంత్రి మెప్పు కోసం కొందరు నాయకులు మాజీ మంత్రి గంగుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, నాయకులు వాజిద్, చందు, చేతి చంద్రశేఖర్, ఆరె రవిగౌడ్, సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు, నాగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

## వివేకానంద పాఠశాల వార్షికోత్సవం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 20: నగరంలో జగిత్యాల రోడ్‌లో గల వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాలలో 42వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, శాతవాహన వైస్ చాన్స్‌లర్ ఉమేశ్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమైందన్నారు. అనంతరం దేశంలోని రాష్ర్టాల వారీగా వివిధ కళలు, కళా స్మృతులు అనే నేపథ్యంతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేశాయి. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ గంగ్ర లక్ష్మణరావు, పాఠశాల వ్యవస్థాపకుడు కొండల్ రావు, చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు పోల్సాని, డైరెక్టర్ లలితాకుమారి, ప్రధానోపాధ్యాయిని రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ల అరెస్టు

కార్పొరేషన్/ తెలంగాణ చౌక్/వీణవంక, డిసెంబర్ 20: హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్స్ యూనియన్ చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా జిల్లాలో ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించారు. నగరంలో బీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బండారి సంపత్, సయ్యద్ ఖాజా, సంఘ నాయకులు శ్రీనివాస్, మద్దెల రాజేందర్, బొగ్గుల మల్లేశం, పెద్దులు, అంతగిరి సంపత్, కుకట్ల సంపత్, మఠం సాగర్, వాజిద్ ఇస్మాయిల్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. వీణవంక మండలం నుంచి అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు యత్నించిన ఆటో డ్రైవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో వారిని ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించి, సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రామడుగు, డిసెంబర్ 20: గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ తొలి గ్రామాధ్యక్షుడు పూడూరి బాలరాజు గుండె సంబంధిత అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా, శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇక్కడ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ దాసరి రాజేందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రేణికుంట అశోక్, నాయకుడు మల్లేశం ఉన్నారు.

### దరఖాస్తుల హార్డుకాపీలు అప్పగించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 20: మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచిత కుట్టుమిషన్ల మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల హార్డుకాపీలు, కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని మైనార్టీ సంక్షేమశాఖాధికారి బి.పవన్‌కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత, ఈనెల 21నుంచి హార్డుకాపీలు తమ కార్యాలయంలోని సిబ్బందికి అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

### రైతు నేస్తం పురస్కారానికి నగరవాసి ఎంపిక

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 20: రెండు తెలుగు రాష్ర్టాల్లో మిద్దెతోట పెంపకందారులకు రైతు నేస్తం ఫౌండేషన్ ఇచ్చే పురస్కారానికి కరీంనగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని దుబ్బాక వనజ ఎంపికయ్యారు. సేంద్రియ పద్ధతిలో ఇంటి పంటలను పండిస్తున్న కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లికి చెందిన దుబ్బాక వనజకు 'తుమ్మేటి రఘోత్తం రెడ్డి రైతు నేస్తం మిద్దెతోట పురస్కారం- 2024' ప్రకటించింది.

### పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 20: ప్రభుత్వం నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టాప్రా) జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి ప్రకటనలో డిమాండ్ చేశారు. పీఆర్సీని అమలు చేసి, ఏరియర్స్ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాలని కోరారు.

### కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 20: హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సుంకరి రమేశ్ (46) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. రెండేళ్లుగా భార్యతో గొడవలు జరుగడంతో రమేశ్ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇంతలోనే క్యాన్సర్ బారిన పడ్డట్లు తేలింది. పలుమార్లు భార్యను ఇంటికి రమ్మని పంచాయతీ పెట్టినా ఫలితం లేకపోయింది. మనస్తాపానికి గురైన రమేశ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి కొమురమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లభించింది. తన మృతికి భార్య, ఇద్దరు కుమారులు, మామ, బావమరిది కారణమని సూసైడ్ నోట్‌లో రాసి ఉన్నట్లు సమాచారం.

### వర్గీకరణను జాప్యం చేస్తున్న రేవంత్

గంగాధర, డిసెంబర్ 20: ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, ఏడాది గడిచినా హామీని నిలబెట్టుకోలేదని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ అన్నారు. శుక్రవారం వెంకటాయపల్లి గ్రామంలో ఎంఆర్‌పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల రాజయ్య, గంగాధర రవి, తడగొండ శంకర్, కొత్తూరి అనిత్, శ్రీనివాస్, నరేశ్, గంగసాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

సైదాపూర్, డిసెంబర్ 20: అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్ ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 'కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి'

తెలంగాణచౌక్/ వీణవంక/చిగురుమామిడి/చొప్పదండి, డిసెంబర్ 20: బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై నిరసనలు వెల్లువెత్తాయి. నగరంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అలాగే, సీఐటీయూ, రైతు సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గీట్ల ముకుందరెడ్డి, ఎడ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నాయకులు శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడినా కేంద్ర మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేశారు. వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం దళిత సంఘం నాయకుడు మాదాసి సునీల్ ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ధర్మసమాజ్ పార్టీ, భీమ్ ఆర్మీ, అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేశ్, జిల్లా నాయకుడు ఎనుగందుల అనిల్ కుమార్, బీసీ నాయకుడు గాంధీ, భీమ్‌ఆర్మీ జిల్లా ఇన్‌చార్జి గణేశ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. అలాగే చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండలాధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగారాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

### మానేరు విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, డిసెంబర్ 20 : సీఎం కప్ 2024 జిల్లాస్థాయి ఉషూ చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. సబ్ జూనియర్ కేటగిరీలో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు, నలుగురు రజత పతకాలు, జూనియర్స్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు, ఎనిమిది మంది రజత, కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, పీఈటీలు మహేందర్, జహేద, శిరీష, తిరుపతి, స్వామి అభినందించారు.

### వింధ్యావ్యాలీ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కొత్తపల్లి, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం విజ్ఞాన యాత్రకు వెళ్లారు. పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు సమీపంలోని ఆరెపల్లిలో కుండలు చేసే కుమ్మరి వాళ్ల వద్దకు వెళ్లి కుండల తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రత్యక్ష పరిశీలన విధానంతో ఎక్కువ విజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుందని, అందుకే వారిని విజ్ఞాన యాత్రకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల తదితరులు

విద్యానగర్, డిసెంబర్ 20: లయన్స్ క్లబ్ రీజినల్ సెక్రటరీ, ఎల్ఐసీ ఏజెంట్ కోట సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట సత్యం మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ ఉన్నా ఎల్ఐసీ డైరీ, క్యాలెండర్‌ను కొరియర్ లేదా పోస్టు ద్వారా పంపిస్తానని, తన నంబర్ 9618592801కు వాట్సాప్ ద్వారా అడ్రస్ పంపిస్తేచాలన్నారు. కార్యక్రమంలో కర్ర సూర్యశేఖర్, సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

### వధూవరులకు వీర్ల ఆశీర్వాదం



వధూవరులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు తదితరులు

రామడుగు, డిసెంబర్ 20: వెలిచాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుంట మనోజ్ సోదరుడు కుంట రాజు, అనూష వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ వీర్లతో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్లు బండపెల్లి యాదగిరి, పుల్కం నర్సన్న, నాయకుడు మార్కొండ వెంకన్న, తదితరులు ఉన్నారు.

### ఖాదీ వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్ బోర్డు కాలనీ, డిసెంబర్ 20: క్రిస్మస్, సంక్రాంతి, రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 23 నుంచి వచ్చే నెల 31వరకు ఖాదీ వస్త్రాలు 40శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కె. విద్యాసాగర్ రావు, మేనేజర్ వీ భిక్షపతి శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఖాదీవస్త్రాలు కొనుగోలు చేసి.. నేత, వడుకు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.

### తిమ్మాపూర్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

తిమ్మాపూర్, డిసెంబర్ 20: తిమ్మాపూర్ మండల ప్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎల్ఎండీలోని శ్రీ తాపాల లక్ష్మీనృసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ముస్కు లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారుగా వేల్పుల రాజు, అధ్యక్షుడిగా బత్తుల రాకేశ్, ఉపాధ్యక్షులుగా నాగెల్లి ఆంజనేయులు, ఎండీ రహీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బొట్టు శ్రీనివాస్, కోశాధికారిగా బెజ్జంకి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కొంపెల్లి సతీశ్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా జాప నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడి విజయ్‌కుమార్, గోనె విష్ణువర్ధన్, కొమ్మెర రాజరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికలను ముస్కు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్‌కుమార్ వ్యవహరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కృషి చేస్తానని రాకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### 22న ట్రినిటీ రామానుజన్ ఒలింపియాడ్ టెస్ట్ 2024

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 20: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా ఈనెల 22న రామానుజన్ ఒలింపియాడ్ టెస్ట్-2024 లెవల్-2 నిర్వహిస్తున్నట్లు ట్రినిటీ కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ట్రినిటీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు చెందిన 2,368 మంది విద్యార్థులు ఈ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. లెవల్-2 పరీక్ష కరీంనగర్‌లోని ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్, ఏసీ బాయ్స్ క్యాంపస్, ఏసీ గర్ల్స్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 25న నగదు బహుమతి ప్రదానంతో పాటు మెడల్, మెమోంటో, ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. లెవల్ -2 పరీక్షలో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు, కళాశాలలో 10 నుంచి 100 శాతం వరకు ఫీజు రాయితీ ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రినిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### మహిళా సమస్యలకు పరిష్కార వేదిక 'శుక్రవారం సభ'

గంగాధర, డిసెంబర్ 20: ప్రతి శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న సభ ద్వారా మహిళా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మండలంలోని కాచిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు సమతుల ఆహారం తీసుకుంటే హాస్పిటల్‌కు వెళ్లే అవసరం ఉండదన్నారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా శుక్రవారం సభకు హాజరై వారి అనుభవాలను పంచుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ డీడబ్ల్యూవో సబిత, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, తహసీల్దార్ అనుపమ, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీవో నర్సింగ్‌రాణి, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ శ్వేత, ఏపీఎం పవన్, డీఈ నాగరాజు, డీసీపీవో పర్వీన్, చైల్డ్‌లైన్ సంపత్, ఎంఎస్‌కే శ్రీలత తదితరులు ఉన్నారు.

### 'డీవైఆర్ఎం'కు స్పందన

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20: నగరంలోని ఆర్ఎం కార్యాలయంలో శుక్రవారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు కొనసాగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు వారి సమస్యలను కరీంనగర్ రీజియన్ మేనేజర్ బీ రాజు దృష్టికి తీసుకువచ్చారు. వాటిని నోట్ చేసుకున్న ఆయన, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

### నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, డిసెంబర్ 20: నగరంలోని 33/11కేవీ సప్తగిరి కాలనీ సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9.30 నుంచి 11గంటల వరకు కశ్మీర్ గడ్డ, తెలంగాణ చౌక్, ముకరంపుర, గోదాం గడ్డ, భగత్ నగర్, మంకమ్మతోట, పొన్నం కాంప్లెక్స్, సప్తగిరి కాలనీ, శ్రీనగర్ కాలనీ, రామచంద్రాపూర్ కాలనీ, శివనగర్, ఏవోస్ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ లావణ్య పేర్కొన్నారు.

శంకరపట్నం, డిసెంబర్ 20: మొలంగూర్, కాచాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఆముదాలపల్లి సబ్ స్టేషన్ ఏఈ శ్రీరామోజు రఘు తెలిపారు. నెల వారీ మరమ్మతుల దృష్ట్యా మొలంగూర్ ఇండస్ట్రియల్ ఏరియా, చింతలపల్లి, నల్లవెంకయ్యపల్లి, గుడాటిపల్లి, కాచాపూర్, రాజాపూర్, గద్దపాక, కల్వల గ్రామాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

కొత్తపల్లి, డిసెంబర్ 20 : సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపల్లి మున్సిపల్ 12వ వార్డులో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను, రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమళ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ వాసాల రమేశ్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రవణ్ నాయక్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, పంజాల స్వామిగౌడ్ పాల్గొన్నారు.

### యువకుడి అదృశ్యం

సైదాపూర్, డిసెంబర్ 20: మండలకేంద్రంలోని వెన్కేపల్లి గ్రామానికి చెందిన యువకుడు కనిపించకుండా పోవడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. వెన్కేపల్లికి చెందిన కామారపు శ్రీకాంత్(25) గురువారం ఉదయం ఇంటినుంచి తన బైక్‌పై వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో అతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, మిస్సింగ్‌కు గల కారణాలు తెలియాల్సి ఉన్నది.

### ఉపాధ్యాయుడికి పురస్కారం

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 20: కరీంనగర్ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర-1 ఇంగ్లిష్ టీచర్ డా. ఒల్లాల శ్రీనివాస్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం- 2024 అందుకున్నారు. ఆంగ్లభాషా బోధనలో ఆయన నైపుణ్యానికి గానూ పాండిచ్చేరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీఐఎంఎస్)ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. పాండిచ్చేరిలోని యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ సెమినార్‌లో పురస్కారం ప్రదానం చేసింది.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 180 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**M/s.Haritha Enterprises, Rep.by its Prop:Ch.Jeevan Reddy & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.7. Chinthalapally Premalatha, W/o.Jeevan Reddy, H.No.10-3-574/1, Opp: D Mart, Bank Colony, Karimnagar. H.No.5-7, Hyderabad Road, Vill:Alugunur, Mdl: Thimmapur, Dist: Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 181 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**Ch.Jeevan Reddy & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.4. Chinthalapally Premalatha, W/o.Jeevan Reddy, H.No.10-3-574/1, Opp: D Mart, Bank Colony, Karimnagar. H.No.5-7, Hyderabad Road, Vill:Alugunur, Mdl: Thimmapur, Dist: Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 202 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**D. Ramya & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.6. Deekonda Sundeep Varma, S/o.Shyam Sunder, H.No.6-4-341, Gandhi Road, Karimnagar.**
**Maintainance Vijaya Mineral & Cool Water, Gandhi Road, Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 188 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**K.Srinivasa Rao & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.2. Chakelam Sridhar, S/o. Kumaraswamy, S.G.T., M.P.P.S., Narsingapur, Mdl: Veenavanka, Dist:Karimnagar. H.No. 10-3-118, Vidyanagar, Karimnagar.**
**Opponent No.3. Nellutla Sravan Kumar, S/o.Yadagiri Rao, H.No.8-3-275/A/2/3, Sri Venkateshwara Colony, Bhagath Nagar, Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 182 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**S. Raghupathi & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.2. Puram Nagaraju, S/o.Mallaiah, Police Constable, E.ID.1549935, PC-3311, Police Head Quarters, Karimnagar.**
**Opponent No.6. Bollam Anjaneyulu, S/o.Nagaiah, H.No. 2-84/7, Vill:Ragampet, Mdl: Choppadandi, Dist: Karimnagar.**
**Present R/o.H.No.4-69/56/B, Indian Oil Back Side, Opp: Orchid Hospital, Vidyaranyapuri, Theegalaguttapally, Dist: Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 203 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**K.Laxmi Prasad & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.1. Kandukuri Laxmi Prasad, S/o.Peddanna, H.No.7-1-145, Mankammathota, Karimnagar. Lecturer, Alphores Junior College, Kashmirgadda, Karimnagar.**
**Opponent No.3. Gundu Narsaiah, S/o. Durgaiah, H.No.7-46/11, Beside Green Homes, Maithri Nagar, Chinthakunta, Dist:Karimnagar.**
**Opponent No.6. Kandukuri Bhargavi, W/o.Laxmi Prasad, H.No.7-1-145, Mankammathota, Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 195 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**P.Sridhar & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.1. Panduga Sridhar, S/o.Thirupathaiah, H.No.2-10-1247, Jyothinagar, Karimnagar.**
**Pvt.Electrician, Jyothinagar, Karimnagar.**
**Opponent No.5. Gujjala Vanitha, W/o. Sridhar, Jr.Asst., O/o.E.E., I & CADD, Irrigation Divn. No.8, S.R.S.P.Camp, Choppadandi,Dist:Karimnagar.H.No.2-10- 1247, Jyothinagar, Karimnagar.**
**Opponent No.6. Gujjula Laxmi Alias Rama, W/o.Rajanarsu, H.No.1-60/2, Vill: Rudraram, Mdl: Ramadugu, Dist: Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 184 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**K.Swapna & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.3. More Sandhya Rani, W/o. Sampath, H.No.7-98, Vill:Maktha, Post: Molangur, Mdl: Shankarapatnam, Dist: Karimnagar.**
**Opponent No.4. Devasani Padma Sri, W/o. AnanthKumar, Staff Nurse, Dist. H.Qrs.Hospital Karimnagar. H.No.3-7-334/1, Vavilalapalli, Karimnagar. Present R/o. MIG-I-76, H.No.5-7-924, Housing Board Colony, Karimnagar.**
**Opponent No.7. Siram Jaya, W/o.S Neel Armstrong, H.No. 3-7-558, Vavilalapalli, Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.**
**ABR No. M/KA 187 OF 2024**
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
A N D
**S.Sridhar & Others** .... Opponents.
**NOTICE**
To,
**Opponent No.2. Jangili Chandrakanth, S/o.Raji Reddy, H.No.1-37/1/2, Gouds Colony, Rekurthy, Karimnagar. Prop:M/s.C.V.S.Tax Consultancy, Goud Colony, Rekurthy, Karimnagar.**
**Opponent No.4. Valaboju Vishwanadha Chary, S/o.Rambabu Chary, H.No.5-89, Vill: Duddenapally, Mdl:Saidapur, Dist:Karimnagar.**
**Opponent No.5. Mohd.Ayub Khan, S/o.Vali Mohammad,H.No. 2-231/4/3/A, Surya Nagar, Seetharampur, Karimnagar. Prop: M/s. Sadhu Photograpy, Near Subham Garden, Surya Nagar, Seetharampur, Karimnagar.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED
**PLOT FOR SALE**
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189